

పుల్లూరు ఆలయాల భూములకు.. ఎసరు



పుల్లూరు టోల్ ప్లాజా వద్ద 44వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆలయాల భూములు

- రూ.50 కోట్ల విలువైన వాటిపై కన్నేసిన అనుభవదారుడి అల్లుడు
- ధూపదీప నైవేద్యాలకు మంగళం
- వోఆర్‌సీ కోసం పైరవీలు
- అందుకోసం పెద్ద ఎత్తున ముడుపులు ఇచ్చేందుకు ప్రయత్నాలు
- సహకరిస్తున్న రెవెన్యూ శాఖలోని ఓ మహిళా ఉద్యోగి

అలంపూర్ చౌరస్తా, జూలై 14: జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామంలో చెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల భూముల అన్యాక్రాంతం మరువక ముందే, ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామంలో దేవుడి భూములపై కన్నేశారని సమాచారం. సుమారు రూ.50 కోట్ల విలువైన ఈ భూములను అన్యాక్రాంతం చేసేందుకు వారసులు పావులు కదుపుతున్నారని తెలుస్తోంది. వారికి రెవెన్యూ శాఖలో పని చేసే ఓ మహిళా ఉద్యోగి సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.



పుల్లూరులోని పురాతన కోట ఆంజనేయస్వామి ఆలయం

కృష్ణదేవరాయలు నడయాడిన నేల

అతి ప్రాచీనమైన గ్రామాల్లో పుల్లూరు ఒకటి. ఏడు.. ఎనిమిది శతాబ్దాల్లో బాదామి చాళుక్యుల రెండవ పులకేశి రాజు, కృష్ణదేవరాయలు ఈ గ్రామంలో కోటా ఆంజనేయస్వామి, చెన్నకేశవస్వామి, కాళభైరవాలయం, వీరభద్రుడు, హరిహర, నీలకంఠేశ్వర, సాక్షిగణపతి, చౌడేశ్వరీ తదితర ఆలయాలను నిర్మించారు. రెండో పులకేశి రాజు హయాంలో పంచలింగాలు మహారుద్ర లింగం, నాగేశ్వర లింగం, వాయు లింగం, భీమ లింగం, బాలబ్రహ్మేశ్వర లింగాలను ప్రతిష్ఠించి, వాటి మధ్యలో సాక్షి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని సూర్యనారాయణ స్వామి(హరిహరుడు) ఆలయాన్ని సైతం ఇక్కడ నిర్మించారు.

ఎకరం ధర రూ.ఐదు కోట్లు

కోటా ఆంజనేయ స్వామి, కేశవ స్వామి, సూర్యనారాయణ స్వామి ఆలయాలకు చెందిన భుములు మొత్తం 16 ఎకరాలా 22 గుంటల భూములు ఉన్నాయి. అందులో సర్వే నంబరు 446లోని ఆరు ఎకరాలా 32 గుంటల భూమి వెంట 44వ జాతీయ రహదారి, అతి సమీపంలో పుల్లూరు టోల్‌ప్లాజా ఉంది. ఈ ప్రాంతంలో ఎకరం భూమి బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.ఐదు కోట్లు ధర ఉంది. సర్వే నంబరు 453లో గల తొమ్మిది ఎకరాలా 30 గుంటల భూమి ఇదే జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉంది. ఇక్కడ ఎకరం ధర రూ.మూడు కోట్ల వరకు ఉంది. దాంతో అనుభవదారుల్లోని ఒక వ్యక్తి ఈ భూముల్లో హోటల్ నిర్మించేందుకు గతంలో ప్రయత్నం చేశాడు. భూములను సొంతం చేసుకునేందుకు సదరు వ్యక్తి అధికారులకు అమ్యామ్యాలు ఎరగా చూపి, వోఆర్‌సీ కోసం దరఖాస్తు చేసుకుని పైరవీలు సాగిస్తున్నాడని తెలుస్తోంది. అందుకోసం భారీగా ముడుపులు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడని, అదే జరిగితే ఆలయ భూములకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో పని చేసే ఓ మహిళా ఉద్యోగి సదరు వ్యక్తికి వంతపాడుతోందని, ఆమె సహకారంతోనే ఈ తతంగం నడుస్తున్నట్లు సమాచారం. జిల్లా స్థాయిలో కూడా పైరవీలు చేస్తున్నారని, కలెక్టర్ చొరవ తీసుకుని భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పూజలు మరిచి.. స్వాహాకు పన్నాగం

గ్రామంలోని అన్ని ఆలయాల దేవుళ్ల పేర్లపై వివిధ సేవల నిమిత్తం భూములు ఉన్నా యి. వాల్మీకి కాలనీలోని కోటా ఆంజనేయ స్వామి, కేశవ స్వామి ఆలయాలకు సంబంధించి సర్వే నంబరు 453లో తొమ్మిది ఎకరాలా 30 గుంటలు, సూర్య నారాయణ స్వామి, కేశవ స్వామి ఆలయాలకు సంబంధించి సర్వే నంబరు 446లో ఆరు ఎకరాలా 32 గుంటల భూమి దేవుళ్ల పేర్లపై నమోదై ఉంది. పై భూములకు అనుభవదారుడిగా 70 ఏళ్ల క్రితం గ్రామ పెద్దలు పూజారి రామయ్యను ఎన్నుకున్నారు. ఆయన ఆలయాల్లో నిత్య పూజలు చేయాలని నిబంధన ఉంది. అయితే రామయ్య గతంలోనే మరణించాడు. ఆ తర్వాత ఆయన వారసుల్లోని అల్లుళ్లు నేడు ఆలయాల భూములను అనుభవిస్తూ, పూజారులుగా కొనసాగుతున్నారు. నిత్య పూజలకు మంగళం పాడినట్లు తెలుస్తోంది. వారానికో.. రెండు వారాలకో ఆలయాల్లో కైంకర్యాలు నిర్వహిస్తున్నారని ఆలయ సమీపంలోని గ్రామస్థులు చెబుతున్నారు. ఆలయ భూములను అనుభవిస్తూ, దేవుడి సేవను మరిచిన వీరు.. ఆ భూములపై మాత్రం కన్నేశారు.

మా పూర్వీకుల నుంచి పూజిస్తున్నాం



కోటా ఆంజనేయ స్వామిని మా పూర్వీకుల నుంచి పూజిస్తున్నాం. ప్రతీ పండుగకు చెన్నకేశవ స్వామి, నీలకంఠేశ్వర స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను వీధుల తెచ్చి, కైంకర్యాలు చేసుకుని, పూజల అనంతరం తిరిగి వెళ్లడం ఆనవాయితీ. ఏ ఉత్సవం జరిగినా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయి. ఆలయానికి కేటాయించిన భూములను అనుభవదారు అల్లుడు అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. కలెక్టర్ చొరవ తీసుకుని, చర్యలు తీసుకోవాలి.

- బి.రాముడు, పుల్లూరు

కోర్టులో కేసు వేస్తాం

దేవాలయాల భూములకు వోఆర్‌సీ ఇస్తే సహించేది లేదు. ఖాస్తులో మాత్రమే అనుభవదారుల పేర్లు ఉంటాయి. అలా ఉన్నంత మాత్రాన సొంత భూమి అయిపోతుంది అనుకుంటే పొరపాటే. రెవెన్యూ అధికారులు అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. పుల్లూరు శివారులో భూముల విలువ పెరిగింది. అందుకే ఆలయాల భూములను సొంతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. వోఆర్‌సీ ఇస్తే మాత్రం కోర్టులో కేసు వేస్తాం.

- వెంకటేశ్వరి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్



సూర్యనారాయణ స్వామి ఆలయం

లక్ష్యం ఖరారు

- కోటీ 97 లక్షల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- గతేడాదికంటే నాలుగు లక్షల చేప పిల్లలు అదనం
- మహబూబ్‌నగర్ జిల్లాలో కొనసాగుతున్న టెండర్ల స్వీకరణ



గత ఏడాది ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలతో మత్స్యకారులు, అధికారులు

పాలమూరు, జూలై 14: మహబూబ్‌నగర్ జిల్లాలో 2024-25కు సంబంధించి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో కోటీ 97 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేయాలని మత్స్యశాఖ అధికారులు లక్ష్యం ఖరారు చేశారు. గత ఏడాది కంటే ఈ సారి నాలుగు లక్షల చేప పిల్లలను అదనంగా వదలాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి టెండర్ల స్వీకరణ కొనసాగుతోంది. అయితే గత ఏడాది లక్ష్యం కోటీ 93 లక్షలా 78 వేల చేప పిల్లలను వదలాలని లక్ష్యం పెట్టుకోగా.. అందులో కేవలం 72 లక్షల చేప పిల్లలను మాత్రమే వదిలారు.

234 మత్స్యసహకార సంఘాలు

మహబూబ్‌నగర్ జిల్లాలో 234 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 214 పురుష సంఘాలు కాగా, 20 మహిళా సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో మత్స్యకారులు 11,650 మంది పురుషులు, 779 మంది స్త్రీలు ఉన్నారు. వీరు ఏటా చేపలు పట్టి, అమ్ముకుని జీవిస్తుంటారు. వారి ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తోంది.

చివరి దశలో టెండర్ల ప్రక్రియ

ఈ ఏడాది చేప పిల్లల పంపిణీ కోసం టెండర్ల స్వీకరణ కొనసాగుతోంది. ఈ నెల 23 వరకు చివరి గడువు ఉంది. గడువు ముగిశాక కమిషనర్ చెప్పిన వెంటనే టెండర్లు ఓపెన్ చేసి, ఎవరు ఎక్కువ కోట్ చేస్తే వారికి అప్పగిస్తాం. చెరువులు నిండిన వెంటనే చేప పిల్లలను విడుదల చేస్తాం. గతేడాదికంటే ఈఏడాది నాలుగు లక్షల చేప పిల్లలను అదనంగా విడుదల చేయాలని ప్రణాళిక రూపొందించాం.

- డి.రాధారోహిణి, మత్స్యశాఖ జిల్లా అధికారి

చేప పిల్లల విడుదల ఇలా..

గత ఏడాది ఉమ్మడి జిల్లాలో వదిలిన చేప పిల్లల వివరాలు

జిల్లా	చెరువులు, కుంటలు	రిజర్వాయర్లు	వదిలిన చేపపిల్లలు
మహబూబ్‌నగర్	1091	2	72 లక్షలు
వనపర్తి	962	2	2.17 కోట్లు
నారాయణపేట	70	3	కోటి
జోగుళాంబ గద్వాల	396	6	1.78 కోట్లు
నాగర్‌కర్నూల్	1994	3	2.56 కోట్లు
మొత్తం	5150	15	8.23 కోట్లు

జిల్లాలోని నీటి వనరులను మూడు భాగాలుగా విభజించారు. అందులో పెద్ద చెరువులు 138, చిన్న చెరువులు 953, ఒక ప్రాజెక్టు కలిపి మొత్తం 1,092 నీటి వనరులు ఉన్నాయి. పెద్ద చెరువుల్లో 35 ఎంఎం నుంచి 40 ఎంఎం సైజు చేప పిల్లలు 69.64 లక్షలు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులో 80 ఎంఎం నుంచి 100 ఎంఎం సైజు చే పిల్లలు, మిగతావి చిన్న చెరువులు, కుంటల్లో వదలాలని నిర్ణయించారు. మత్స్యకారులకు లాభదాయకమైన బొచ్చ, రౌట, మిడిగాల, రొయ్యలు, దోబూచ, కొర్రమీను, జెల్ల తదితర రకాల చేప పిల్లలను వదలడానికి మత్స్యశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది.



దానిమ్మ తోటకు కప్పిన నెట్



ట్రాక్టర్ ద్వారా తోటకు మందు పిచికారి చేస్తున్న రైతు

దానిమ్మ తోటకు నెట్ ముసుగు

దానిమ్మ తోటను పక్షుల బారి నుంచి కాపాడుకునేందుకు మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడ మండలం మద్దూర్‌కు చెందిన రైతు మామిళ్ల అంజన్న దానికి ముసుగు తొడిగాడు. తోటంతటిని షేర్ నెట్‌తో కప్పేశాడు. తోటకు మందులను కూడా నెట్ కింది నుంచే పిచికారి చేస్తున్నాడు. నాలుగు ఎకరాల్లో తోట పెంచేందుకు రూ.ఏడు లక్షల వరకు పెట్టుబడి పెట్టానని, పక్షులు కాయలను కొరికేస్తుండటంతో కాపాడుకునేందుకు ఇలా నెట్‌తో కప్పేశానని అంటున్నాడు.

- ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్ట్, మహబూబ్‌నగర్



తోటలో కాసిన దానిమ్మ కాయలు

అదును దాటుతోంది..

- నారుమళ్లకు గడువు ముగుస్తున్నా కురవని వర్షాలు
- అందని భీమా ఎత్తిపోతల నీరు
- సాగుపై స్పష్టత ఇవ్వని అధికారులు
- ఆందోళనలో రైతులు
- వానల్లేక ఎండుతున్న ఆరుతడి పంటలు



సాగుకు సరిపడా నీరు లేని శంకర సముద్రం

కొత్తకోట, జూలై 14: వరి నాట్లకు తుకం పోసుకోడానికి అదును దాటుతున్నా అటు వర్షాలు రాక, ఇటు ప్రాజెక్టుల నుంచి నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా.. చెరువులు, కుంటలు నిండేలా భారీ వర్షాలు కురవలేదు. అడపాదడపా కురిసిన వానలకు మెట్ట భూముల్లో పత్తి, ఆముదం, మొక్కజొన్న, జొన్న కందులు, పెసర తదితర పంటలు వేశారు. విత్తనాలు వేశాక సరైన వానలు కురవకపోవడంతో వేసిన పంటలు చేతికి వస్తాయన్న భరోసా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వరి నాట్లు వేసే సమయం కావస్తున్నా.. చెరువులు, కుంటల కింద నారుమళ్లు పోసుకోవడానికి వానలు పడలేదు. గత యాసంగిలో నీరందక క్రాప్ హాలిడే ప్రకటించుకోగా, వానాకాలంలో ముఖం చాటేసిన వరుణుడు ఆందోళనకు గురి చేస్తున్నాడు.

భీమా నీళ్లు వదిలినా సాగు లేదు..

వనపర్తి జిల్లా వ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు రెండు లక్షలా 60 వేల ఎకరాలు ఉన్నాయి. అందులో లక్షా 85 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా, మిగిలిన 75 వేల ఎకరాల్లో మెట్ట పంటలు వేస్తారు. ప్రధాన పంటగా ఉన్న వరి సాగుకు అదునుదాటిపోతున్నా.. చెరువులు, కుంటలకు నీళ్లు రాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు భీమా నీటిని విడుదల చేశారు. వాటి ద్వారా కాల్వ వెళ్లే మార్గంలో ఉన్న పలు చెరువులు, కుంటలను నింపుతున్నారు. అయితే నారు పోసుకోడానికి నీళ్లు వదిలినా.. నాటడానికి నీళ్లు వదలబోరని ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై అధికారులు ఇప్పటికీ స్పష్టం చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరో వైపు భీమా నీళ్లు రాని చెరువులు, కుంటల కింద వరి సాగు చేసే రైతులు వర్షాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ముసురు వర్షాలను నమ్ముకుని చాలా మంది రైతులు నారు మళ్లు పోసుకున్నారు. మొలకలు వచ్చిన వారం రోజుల నుంచి మడిలో నీళ్లు నిల్వ ఉంటేనే ఎదిగి, నాటడానికి మంచి నారు వస్తుందని రైతులు అంటున్నారు. అయితే ప్రస్తుతం అడపా దడపా కురుస్తున్న వర్షాలకు మడిలో నీళ్లు నిల్వ ఉండే పరిస్థితి లేదు. దాంతో కాల్వల ద్వారా నీళ్లు వదిలాక.. నాటడానికి నారు ఎదగదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నారు మళ్లు పోసుకోడానికి నీళ్లు వదలాలని రైతులు కోరుతున్నారు.



భీమా ఫేజ్ 2 ద్వారా చెరువులకు విడుదల చేస్తున్న నీరు

నీళ్లు విడుదల చేయడంలో అధికారుల నిర్లక్ష్యం



శంకర సముద్ర రిజర్వాయర్‌కు నీళ్లు విడుదల చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. భీమా ఫేజ్ 2 మోటార్లతో ఎత్తిపోసిన నీళ్లతో శంకర సముద్రం(కానాయపల్లి చెరువు)ను నింపకుండా వనపర్తి, పెబ్బేరు, పాన్‌గల్ మండలాల్లోని చెరువులు, కుంటలకు తరలించడం అన్యాయం. మొదట్లో ఉన్న చెరువులను కాదని 50 కిలో మీటర్ల దూరంలోకి నీళ్లు తీసుకెళ్తుంటే ఇక్కడి నాయకులు మౌనం వహించడం రైతుల దురదృష్టం. అడపదడప వర్షాలకు వడ్లు చల్లాం. తూకమైతే వచ్చింది. కానీ నాటు వేసుకోవడానికి నీళ్లు ఇస్తారా? లేదా? ఇప్పటికీ చెప్పడం లేదు.

- నారాయణ, కౌలు రైతు, కొత్తకోట

రింగ్‌బండ్ గేట్లు ఎత్తేయాలి



భీమా నీళ్లు విడుదల చేసిన వెంటనే మొదట్లో ఉన్న చెరువులను నింపాలని అడిగే వారు లేకుండా పోయారు. ప్రతీ వానాకాలంలో ఆరుద్ర కార్తెలో నారుమళ్లు పోసుకోవడానికి చెరువుల నీళ్లు వదలడం ఆనవాయితీ. ఈ సారీ ముందస్తుగా భీమా ఫేజ్ 2 మోటార్లను ప్రారంభించినా.. కానాయపల్లి రిజర్వాయర్‌కు నీళ్లు విడుదల చేయలేదు. శంకర సముద్రం సమీపంలో ఉన్న రింగ్‌బండ్ గేట్లను మొత్తం ఎత్తేయాలి.

- మన్యం, రైతు, కానాయపల్లి



వరి నాటడానికి సిద్ధమవుతున్న తుకం

వైభవంగా జగన్నాథ రథయాత్ర



రథయాత్రకు పూజలు చేస్తున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ టౌన్, జూలై 14: మహబూబ్‌నగర్ పట్టణంలో జగన్నాథ రథయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ డీకే అరుణ రథం ముందు చీపురుతో శుభ్రం చేసి, రథానికి పూజలు చేసి, వేడుకలను ప్రారంభించారు. యాత్ర న్యూటౌన్, రాంమందిర్ చౌరస్తా గుండా వన్ టౌన్‌కు చేరుకుంది. అక్కడ యాత్రకు మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ స్వాగతం పలికి, పాల్గొన్నారు. అనంతరం యాత్ర పాన్ చౌరస్తా, గడియారం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదుగా రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. అక్కడి నుంచి తిరిగి టీటీడీ కల్యాణ మండపానికి చేరుకుంది. ఒడిశాలోని పూరీలో నిర్వహిస్తున్న జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణ మాట్లాడుతూ జగన్నాథ రథయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. యాత్రకు వచ్చిన భక్తుల యోగక్షేమాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. యాత్ర సందర్భంగా పరిసర ప్రాంతాలు మేళతాళాలతో మారుమ్రోగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రథయాత్రను విజయవంతం చేశారు. ఆటపాటలు, చిడతల భజన ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొని, స్వామి వారికి పూజలు చేశారు.



పాలమూరు పుర వీధుల గుండా కొనసాగుతున్న రథయాత్ర

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259

నాగర్‌కర్నూల్ : 9985410905

కల్వకుర్తి : 9985403252

వనపర్తి : 9985403242

గద్వాల : 9985403238

నారాయణపేట : 9985411463

మరిన్ని వివరాలకు సంప్రదించండి

9985411365

ముగ్గురిపై కేసు నమోదు

ఉప్పునుంతల, జూలై14 : మండల పరిధిలోని అయ్యవారిపల్లి తం డా గ్రామానికి చెందిన ముగ్గురుపై కేసు నమోదు అయినట్లు ఏఎస్సై సుజ్ఞానం ఆదివారం తెలిపారు. ఈ నెల 10న గ్రామంలో ఒట్టే బంగారి మనుమ డు ఇంటి పక్క ఒట్టే రమేష్ మనుమడు ఇద్దరు పిల్లలు కొట్లాడుతుంటే ఒట్టే బంగారి కోడలు శారద విడిపిం చడానికి వెళ్లారు. అక్కడే ఉన్న ఒట్టే ర మేష్, భార్య అనిత, సౌమ్య ముగ్గురు కలిసి ఒట్టే బంగారి, కోడలు శారదపై దాడి చేశారు. బంగారి ఫిర్యాదు మేరకు ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

ఈనెల 18న అప్రెంటిస్‌షిప్ మేళా

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 14 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 18న అప్రెంటిసిషిప్ మేళా నిర్వహించనున్నట్లు వృతివిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మేళాకు వచ్చే విద్యార్థులు ఎస్ఎస్‌సీ మెమో, ఇం టర్మీడియట్ మెమో, ఆధార్‌కార్డు, జిరాక్స్ కాపీలను మూడు సెట్లను తీసుకొని హాజరు కావాలని తెలిపారు. 2021 - 2022, 2022-2023, 2023 -2024 విద్యా సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులు ఉతీర్ణులైన విద్యార్థులు ఈ అప్రెంటిషిప్ మేళాకు హాజరుకావాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి


అచ్చంపేటటౌన్, జూలై14 : అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌కు తగిలి రెండు గేదెలు ప్రమాదవశాత్తుగా మృతిచెందాయి. రెండు గేదె విలువ రూ. 1.60 లక్షలు ఉంటుందని బాధిత రైతు అడపాల సుధాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహారం అందించాలని బాధిత రైతులు కోరారు.

బైక్ అదుపు తప్పి మహిళకు గాయాలు


గాయపడిన మహిళ నాగమ్మ

ఖిల్లాఘణపురం, జూలై 14 : బైక్ అదుపు తప్పి మహిళకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని డంపింగ్ యార్డు సమీపంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం వెంకటంపల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు టుంబ సభ్యులతో కలిసి ఖిల్లాఘణపురం వెళ్తున్నారు. మండల కేంద్రంలోని డంపింగ్ యార్డు సమీపంలో కుక్కను తప్పించబోయి బైక్ అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో యాదయ్య, ఆయన అక్క నాగమ్మ, ఆయనకు మార్తె జాహ్నవి గాయపడ్డారు. గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ ఆసుపత్రికి తరలించారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
టికెట్ ధర: 175/-, 110/-, 55/-

మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,5.45,9.30
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30 | రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 10.45,2.30,6.15,10.00 | వైజయంతి ఎ/సి - నాచారం 10.30,2.00,5.30,9.00

ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 7.40,8.00,8.30,12.05, 11.35,3.10,6.55,7.15, 10.45 తమిళ్ : 9.15, 7.10 హిందీ: 10.15pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 8.15,8.40,11.50,12.05 3.25,6.40,7.15,10.15
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.00,10.35,12.50,2.20 4.25,6.00,7.00,9.50,10.50 హిందీ : 10.00,4.15,10.40
ఆలోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.45,1.30,2.30 6.15,7.00,10.00,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
తమిళ్ : 9.30,4.30,11.30
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,12.30,4.00,7.30,10.55
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,12.30,4.00,7.30,10.55
స్పైకామాల్ - సనత్‌నగర్ 9.00,12.30,4.00,7.30,10.55
మంజీరామాల్ - కూకట్‌పల్లి

ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,2.50,6.35,10.20 హిందీ : 10.00,5.40,9.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.15,10.00,11.15, 12.45,3.00,4.25,6.45, 7.05,10.30,10.40 తమిళ్ : 3.20,10.50
అట్రియమ్ - గచ్చిబౌలి 9.15,10.00,1.00,4.30 7.15,10.45,11.00
ఎస్2 సోమ - మల్లాపూర్ 10.45,11.45,2.30, 6.15,10.00,11.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 8.30,12.00,3.30,7.00,11.00
8.30,12.00,3.30,7.10,10.40
టివోలి - సికింద్రాబాద్ 8.45,12.10,3.40,7.10,10.40
జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00,8.15,11.45,3.15,6.45,9.15
అపర్ణ వన్ - నల్లగండ్ల 9.00,10.00,12.30,1.25,4.00 4.10,7.05,7.30,10.55,11.00

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,9.30
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.00,2.30,6.00,9.30
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.45,2.15,6.00,9.30 (టికెట్ ధర: 150/-, 100/- 50/-)
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.15,2.45,6.30,10.00
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 10.45,2.30,6.30,10.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.15,10.00
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.40,6.25,10.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,10.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.00,6.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.15,6.00,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి క.మం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,5.50,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర 70ఎంఎం - బిబినగర్ 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి




వరంగల్ నిజామాబాద్ ఖమ్మం మహబూబ్‌నగర్ మెదక్ ఆదిలాబాద్ రంగారెడ్డి కరీంనగర్ నల్గొండ రాయచూర్
GLOBAL CINEMAS RELEASE

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 4వ వారం



శ్రీరామ 70ఎంఎం ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి 70ఎంఎం ఎ/సి - వజా
పరమేశ్వరి 70ఎంఎం ఎ/సి - కొత్తకోట
తిరుమల 70ఎంఎం ఎ/సి - గజ్వేల్
నేషనల్ 70ఎంఎం ఎ/సి - కల్వకుర్తి
PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల




వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర
SAI VUSUVAL HOUSE 9849153511/7013388396

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



SRI VIJAYA FILMS

100% FAMILY ENTERTAINMENT HIT SUPER HIT



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.10pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.50pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.10pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 2.05pm
నెక్లెస్ సత్వ - కావాడిగూడ 11.25am
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15am
గలేరియా - పంజాగుట్ట 1.15pm
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 4.40pm
ఎస్2 ఎ/సి - వరంగల్ | శ్రీదేవి 70 - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | రీగా 70 - నిజామాబాద్ | వేణుమాల్ - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | పరమేశ్వరి 70 - కొత్తగూడెం | నటరాజ్ 70 - సంగారెడ్డి | వెంకటేశ్వర 70 - మంచిర్యాల | దుర్గ క.మం - జగిత్యాల | శ్రీనివాస 70 - సిద్దిపేట | దర్పణ్ 70 ఎంఎం - కామారెడ్డి | తిరుమల 70 - కరీంనగర్ | బిబిఎస్ 70 - నల్గొండ | రామ 70 ఎ/సి - వనపర్తి
SUCHIN CINEMAS 9030161717

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 3వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్: 175/-,110/-, 50/-



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ (3D) 11.00,2.30,6.00,9.30 | తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.15,2.30,6.00,9.30
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15 | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30

తెలుగు 2D
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.10,10.00
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.05,2.45,6.30,10.10
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
జగదాంబ - ఘట్‌కేసర్ 2.45,10.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.15,5.45,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,6.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
గణేష్ 70ఎంఎం - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15

తెలుగు 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 2.15,6.00 | సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.30,3.00,10.00 | జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.45,10.15

హిందీ 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 11.00am

GLOBAL CINEMAS RELEASE

త్రీడేస్ టోర్నీలో సత్తాచాటాలి

- ఎండీసీఏ సెక్రటరీ రాజశేఖర్ - త్రీడేస్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక



త్రీడేస్ ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జూలై 14 : హెచ్‌సీఏ త్రీడేస్ క్రికెట్ టోర్నీలో జిల్లా జట్టు సత్తాచాటాలని జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. ఈ నెల 16 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న హెచ్‌సీఏ త్రీడేస్ లీగ్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికను ఆదివారం బోయపల్లి సమీపంలో గల ఎండీసీఏ మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన టూడేస్ లీగ్‌లో ఉమ్మడి జిల్లా జట్టు అద్భుత ప్రతిభ చాటి రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచి త్రీడేస్ లీగ్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకు చోటు దక్కిందన్నారు. లీగ్‌లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు రాష్ట్రస్థాయి జట్టులో చోటు లభించే అవకాశం ఉంటుందన్నారు. అవకాశం సద్వినియోగం చేసుకొని జిల్లా క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకుగాను జిల్లా క్రికెట్ సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎండీసీఏ శిక్షణ శిబిరాల్లో ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి వచ్చారన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎండీసీఏ సభ్యులు సురేష్‌కుమార్, కోచ్‌లు గోపాలకృష్ణ, అబ్దుల్లా పాల్గొన్నారు.

హెచ్‌సీఏ త్రీడేస్ టోర్నీకి ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు

ఉమ్మడి జిల్లా జట్టుకు గణేశ్ (కెప్టెన్), హర్షవర్ధన్ (వికెట్ కీపర్), అరుణ్ కుమార్, దేవిక్రిపాల్, శ్రీకాంత్ యాదవ్, ఎ.శ్రీకాంత్, అద్నాన్, ఈ.ఖాసీం, అబ్దుల్‌రఫె, ముఖిత్, అరవింద్, షాదాబ్, సాయివంశీ, జయసింహ, కె.శ్రీకాంత్, అభిలాష్, బురాన్, ప్రణీత్ ఎంపికయ్యారు.

శ్మశానవాటిక కోసం అటవీ స్థలంలో చదును

- రెండు ఎక్స్‌కవేటర్లను స్వాధీనం చేసుకున్న ఫారెస్టు అధికారులు
- వారిని అడ్డుకున్న గ్రామస్థులు



రోడ్డుకు అడ్డంగా బైక్‌లను నిలిపిన ఫారెస్టు అధికారులు

వనపర్తి రూరల్, జూలై 14: మండలంలోని శ్రీనివాసపూర్ శివారులో శ్మశాన వాటిక కోసం గ్రామస్థులు అటవీశాఖ స్థలాన్ని చదును చేస్తున్నారు. అదే స్థలంలో 2021-22 సంవత్సరంలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఇది ఇలా ఉండగా జడ్పీటీసీ మాజీ సభ్యుడు గొల్ల వెంకటయ్య యాదవ్ శ్రీనివాసపూర్ శివారులో శ్మశాన వాటిక కోసం ఎక్స్‌కవేటర్ సహాయంతో చదును చేయిస్తున్నారు. ఈ విషయం అటవీశాఖ అధికారులకు తెలియడంతో అక్కడికి వెళ్లారు. అధికారులను గమనించిన ఎక్స్‌కవేటర్ డ్రైవర్లు అక్కడ నుంచి ఎక్స్‌కవేటర్లను తీసుకెళ్లి గ్రామంలో ఉంచారు. గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి మాకు శ్మశాన వాటిక లేదని, ఈ స్థలాన్ని శ్మశాన వాటికకు ఇవ్వాలని అటవీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. వెంటనే రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సర్దిచెప్పారు. దీంతో సమస్య సద్దుమనిగింది. కానీ ఎక్స్‌వేటర్లపై కేసు నమోదు చేస్తామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

పంచలోహ విగ్రహం చోరీ చేసిన వ్యక్తి అరెస్టు

తెలకపల్లి, జూలై 14 : పంచలోహ విగ్రహం చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి. నరేష్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. ఈ నెల 12న రాత్రి నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూర్ గ్రామంలోని రామాలయంలో పార్వతిదేవి పంచలోహ విగ్రహం చోరీకి గురైనట్లు దేవాలయ కార్యదర్శి వేమిరెడ్డి సుందర్‌రెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా శనివారం రాత్రి తెలకపల్లికి చెందిన మాయని శ్రీను కల్లుదుకాణం దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని తానే చిన్నముద్దునూర్ గ్రామంలోని రామాలయం నుంచి విగ్రహాన్ని దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. తన ఇంట్లో దాచి పెట్టినట్లు నిందితుడు తెలిపారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని తస్కరించిన విగ్రహాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడు మాయని శ్రీనును కోర్టు ముందు హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ బి.నరేష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తిమ్మాజిపేట, జూలై 14 : కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానిక ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాట్రావత్ సంతోష్(30), అతడి భార్య కాట్రావత్ శారద హైదరాబాద్‌లో కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. అయితే, తమ స్వగ్రామమైన గోపాల్‌పేట పరిధిలోని లక్ష్మీతండాలో జరిగే బోనాల పండుగ కోసమని శనివారం రాత్రి కారులో బయల్దేరారు. రాత్రి పొద్దుపోయాక కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో సంతోష్ తలకు, కడుపుపై బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య కాట్రావత్ శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నిర్లక్ష్యం నీడలో వన మహోత్సవం

- నర్సరీల్లోనే ఉండిపోయిన మొక్కలు
- మండలంలో 40 శాతం పూర్తికాని మొక్కలునాటే పనులు



నర్సరీలోని మొక్కలు

కోయిలకొండ, జూలై 14 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవం కోయిలకొండ మండలంలో నిర్లక్ష్యం నీడలో కొనసాగుతుంది. మండలంలో 44 గ్రామ పంచాయతీలలో నర్సరీలలో మొక్కలు పెంచుతున్నారు. ఇప్పటి వరకు చాలా గ్రామాల్లో నర్సరీలలో మొక్కలు అలాగే ఉండిపోయాయి. వాటిని నర్సరీల నుంచి తరలించి, వన మహోత్సవంలో భాగంగా ఎక్కడెక్కడ నాటాలో కూడా ప్రణాళిక చేయడం లేదు. మండలంలో 3లక్షల 13 వేల మొక్కల నాటించాలన్న లక్ష్యం నేటి వరకు 40 శాతం వరకు పూర్తి కాలేదు. మండలంలోని ప్రధానరోడ్ల వెంట మొక్కలు నాటించాల్సి ఉన్నా అమలు కావడం లేదు. ఒకవైపు వర్షాలు పడుతున్నా మొక్కలు నాటే పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్లల్లో 82 వేల మొక్కలు నాటించాల్సి ఉన్నా కొన్ని గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేయలేదు. అధికారుల సమన్వయ లోపంతో మండలంలో వనమహోత్సవం లక్ష్యం పూర్తి కావడం లేదు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం అమలుకు నోచుకోవడం లేదు.

లక్ష్యం పూర్తి చేస్తాం

మండలంలో వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు 50శాతం వరకు మొక్కలు నాటించాం. మరో 50శాతం మొక్కలు నాటి లక్ష్యం పూర్తి చేస్తాం. గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతం చేస్తాం.

- కాళప్ప, ఎంపీడీవో, కోయిలకొండ

అనుమతులకు మించి టీఎస్‌ఎండీసీ ఇసుక రవాణా

- ఇసుక రీచ్‌లను పర్యవేక్షించని అధికారులు
- రహదారులు, కల్వర్టులు ధ్వంసం అవుతున్నాయని ప్రజల నిరసన
- రహదారులు బాగు చేసి ఇసుక రవాణా చేయాలంటున్న స్థానికులు

రాజోలి, జూలై 14 : మండలంలోని తుమ్మిళ్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన టీఎస్‌ఎండీసీ (తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఇసుక రీచ్ నుంచి అనుమతులకు మించి రవాణ సాగుతున్నా సంబంధిత అధికారులు పర్యవేక్షించడం లేదు. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి వేబిల్లు ద్వారా టిప్పర్‌కు ఇసుక లోడ్ చేసి పంపాలి. దీనికోసం రీచ్ వద్ద మైనింగ్‌కు సంబంధించిన ఎస్‌ఆర్ఏ ఉంటారు. ఈ ఇసుక రీచ్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏ గ్రామం వారైనా ఆన్‌లైన్ ద్వారా చలానా చెల్లించి ఇసుకను తీసుకోవచ్చు. ఇక్కడి నుంచి రోజుకు 10 నుంచి 20 టిప్పర్లు ఇసుక లోడ్‌తో వెళ్తుంటాయి. కొన్నిసార్లు రోజుకు 40 నుంచి 60 టిప్పర్ల వరకు ఇసుక కోసం భారీగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. చిన్న టిప్పర్లకు 13 మెట్రిక్ టన్నులు, పెద్ద టిప్పర్లకు 15 నుంచి 19 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక లోడ్‌తో వాహనాలు వెళుతుంటాయి. రీచ్ నుంచి ఉమ్మడి జిల్లాకు వెళ్లేందుకు రోడ్డు మార్గం రాజోలి మండలంలోని అశోక్‌నగర్, పెద్దతాండ్రపాడు, వడ్డేపల్లి మండలంలోని తనగల, కొంకల, అయిజ గ్రామాల మీదుగా గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలోని అనుమతులు పొందిన వారికి ఈ ఇసుకను తరలించాల్సి ఉంది. అయితే టిప్పర్లు వెళ్లే రహదారి సరిగా లేకపోవడంతో ఆ వాహనాలు వెళ్లే దారిలో ఉన్న గ్రామాల ప్రజలు తమ గ్రామంలో నుంచి అధిక లోడ్‌తో భారీ వాహనాలు వెళ్లడం వల్ల అరకొర నాణ్యతతో వేసిన బీటీ రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో రోడ్డు కింద ఉన్న కల్వర్టులు, మిషన్ భగీరథ పైపులైన్లు ధ్వంసం అవుతున్నాయని వాపోతున్నారు. తుమ్మిళ్ల గ్రామంలో నిర్మించిన ఎత్తిపోతల పథకం కోసం గ్రామం నుంచి పెద్ద తాండ్రపాడు వరకు అతివేగంగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. ఇటీవల ఇసుక టిప్పర్ల వల్ల మండలంలోని అశోక్‌నగర్ కాలనీలో మిషన్ భగీరథ పైపులు ధ్వంసం కావడంతో ఆ గ్రామాలకు తాగునీటి కలుషితం ఏర్పడింది. వర్షాకాలం కావడంతో కొన్నిచోట్ల రోడ్డు కుంగిపోయి గుంతలు పడుతున్నాయని, పైపులైన్లకు మరమ్మతులు చేయించి, రహదారిని బాగు చేసుకొని ఇసుక రవాణ చేపట్టాలని అటుగా వెళ్తున్న టిప్పర్లను అడ్డుకొని నిరసనలు తెలుపుతున్నారు. కొన్నిరోజుల క్రితం మండలంలోని అశోక్‌నగర్, పెద్దతాండ్రపాడు, మానవపాడు మండలంలో ఈ ఇసుక టిప్పర్లను అడ్డుకున్న సంఘటనలు జరిగాయి. పోలీసులు కల్పించుకోవడంతో స్థానికులు టిప్పర్లను వదిలివేశారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక రీచ్‌లను పర్యవేక్షించాలని, అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని, ధ్వంసమైన నీటి పైపులైన్లను త్వరగా మరమ్మతులు చేపట్టాలని, టిప్పర్లు వెళ్లే రహదారిలో నాణ్యమైన బీటీ రోడ్డు వేసిన తర్వాతే ఇసుకను తరలించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మైనింగ్ అధికారులను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా స్పందించడం లేదు.



అధికలోడ్‌తో వెళ్తున్న టిప్పర్లను అడ్డుకుని నిరసన వ్యక్తం చేస్తున్న అశోక్‌నగర్ గ్రామస్థులు (ఫైల్)



ఇసుక టిప్పర్లు అధిక లోడ్‌తో వెళ్లడం వల్ల ధ్వంసమైన రోడ్డు



టిప్పర్ల రాకపోకలతో ధ్వంసమైన మిషన్ భగీరథ పైపులైన్

నాణ్యమైన బీటీ రోడ్డు వేయించాక ఇసుక రవాణ చేపట్టాలి



గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు సక్రమంగా లేవు. ఉన్న రోడ్లపై బీటీ పగుళ్ల ఏర్పడ్డాయి. అధిక బరువుతో టిప్పర్లు వెళ్లడం వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. వర్షకాలంలో గుంతలు పడ్డ రోడ్డుపై నీరు నిలువడంతో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ముందు రహదారులకు నాణ్యమైన బీటీ రోడ్లు వేయించిన తర్వాత ఇసుక రవాణ చేసుకోవాలి.

- వెంకటకృష్ణ, అశోక్‌నగర్

మిషన్ భగీరథ పైపులైను బాగు చేయాలి



అశోక్‌నగర్ గ్రామంతో పాటు తుమ్మిళ్ల, పచ్చర్ల గ్రామాలకు తాగునీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పైపులు ఇసుక టిప్పర్లు తిరగడం వల్ల ధ్వంసం అయ్యాయి. దీంతో మూడు గ్రామాలకు తాగునీరు పుష్కలంగా అందడం లేదు. పైపులు పగిలిన చోట నీరు నిలిచి మురుగుగా మారుతున్నాయి. తద్వారా తాగునీరు కలుషితం అవుతోంది. ఈ విషయమై ఇటీవల టిప్పర్లను అడ్డుకోగా మరమ్మతు చేయిస్తామని చెప్పారు.. కానీ ఇంతవరకు చేయలేదు. త్వరగా పైపులు మరమ్మతులు చేయించాలి.

- మల్లికార్జునరావు, అశోక్‌నగర్ గ్రామం

రిజర్వాయర్ వద్దు

- తమ భూములు తీసుకోవాలని చూస్తే ప్రాణ త్యాగాలకు సిద్ధం
- బల్మూరులో నిర్వాసిత రైతులు నిరసన



నిరసన తెలుపుతున్న నిర్వాసిత రైతులు

బల్మూరు, జూలై 14 : శ్రీఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం కోసం మా భూమిపైన అడుగు పెడితే సహించబోమని ప్రాణ త్యాగానికైనా వెనుకాడమని బల్మూరు, అనంతవరం, అంబగిరి గ్రామాల రైతులు హెచ్చరించారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు గ్రంథాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు సీతారాంరెడ్డి మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు సంబంధించిన కాంట్రాక్టర్లు సిబ్బందితో మైలారం గుట్ట సమీపంలో వారి కార్యాలయం నిర్మాణానికి పునాదులు చేస్తున్నారని దీంతో ఇక్కడి రైతులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణం కోసం 2,600 ఎకరాలకు రైతుల భూములను ఎసరు పెడుతున్నారని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన ప్రయత్నం నేడు ఎమ్మెల్యే వంశీకృష్ణ అమలు పరుస్తూ ప్రజలకు భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఈ రిజర్వాయర్‌ను నిర్మాణం చేపట్టడానికి టెండర్లు వచ్చి నా దానికి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టకుండా కాల్వల ద్వారా సాగునీరందిస్తానని అప్పుడు వంశీకృష్ణ చెప్పి నేడు ఎమ్మెల్యే అయ్యాక మాట తప్పుతున్నారని ఆరోపించారు. మండలానికి సాగునీరు అందాలంటే దగ్గర్లో ఉన్న చెన్నారం గ్రామం దగ్గరకే కేఎల్ఐ కాల్వ ఉందని ఆ కాలువ ద్వారా ఏడు కిలో మీటర్ల దూరంలోనే మండల కేంద్రం ఉందని ఇక్కడ గొలుసుకట్టు చెరువులు ఎన్నో ఉన్నాయని వాటి ద్వారా రైతులకు సాగునీరందించవచ్చునని వారన్నారు. అయినా ప్రజాప్రతినిధులు ఇతర మండలాల ప్రయోజనం కోసం మా భూములను తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని వెంటనే ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలనుకుంటే చెంచుగూడెం సమీపంలో రామగిరి అనే పూర్వం గ్రామం ఉండేది. అక్కడ స్థలం చాలా వరకు ఉందని అక్కడ రిజర్వాయర్ నిర్మాణం చేస్తే రైతులకు ఎలాంటి నష్టం జరగదని ప్రభుత్వం ఉన్నతాధికారులు మరో మారు ఆలోచించి రామగిరి ప్రాంతంలో రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ రిజర్వాయర్ నిర్మించాలంటే భూమికి భూమితోపాటు అనువైన ప్రదేశాలను చూసి భూమి ఇప్పించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు ఇంద్రసేనారెడ్డి, రఘురాంరెడ్డి, కాగుల మల్లయ్య, శ్రీను, శేఖర్, తిరుపతయ్య, రామస్వామి, కృష్ణయ్య, సీనయ్య, మహిళా రైతులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

జడ్చర్ల, జూలై 14 : జడ్చర్ల మునిసిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న మినీట్యాంక్ బండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి(52) మృతదేహం ఆదివారం లభ్యమైంది. జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల మేరకు... రెండు రోజుల క్రితం సదరు వ్యక్తి ఈత కొడ్తూ మునిగిపోయి మృతిచెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మినీట్యాంక్‌బండ్ వద్ద అతని దుస్తులు, సామగ్రి ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్డు పక్కన పడిఉన్న ప్లాస్టిక్ బాటిల్స్‌ను ఏరుకునేవాడని స్థానికుల ద్వారా తెలిసిందని వివరించారు. మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ్తున్నట్లు సీఐ వివరించారు.

కారు అదుపు తప్పి వ్యక్తి మృతి



నుజ్జునుజ్జు అయిన కారు, మృతుడు సంతోష్

గోపాల్‌పేట, జూలై 14: మైసమ్మ పండుగ కోసం స్వగ్రామానికి వస్తూ కారు అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బుద్దారం గ్రామ పరిధిలో ఉన్న లక్ష్మీతండాకు చెందిన కాట్రావత్ సంతోష్(30) తన భార్య శారదతో కలసి హైదరాబాద్‌లోని బాలానగర్‌లో ఓలా, ఉబర్, యాప్‌లో కారు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులు ఆదివారం ఉరిబయటి మైసమ్మ పండుగ చేస్తుండటంతో శనివారం రాత్రి 11 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి సంతోష్ తన సొంత కారులో స్వగ్రామనికి బయలుదేరారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ దగ్గర మూల మలుపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య శారద గాయాలతో బయట పడింది. స్థానికులు, వాహనాదారులు కలసి వీరిని జడ్చర్ల ఆసుపత్రికి తరలించారు. మృతుడు సంతోష్‌కు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. సంతోష్ మృతితో గ్రామంలో మైసమ్మ పండుగను తండావాసులు నిలిపివేశారు.

క్రీడల్లో ప్రతిభ చాటితే జాతీయ స్థాయిలో గుర్తింపు

- రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ
- కల్వకుర్తిలో ముగిసిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్

కల్వకుర్తి, జూలై 14 : క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యంతో ప్రతిభ చూపితే జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ, మాజీ సర్పంచ్‌సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో మూడు రోజుల పాటు కొనసాగిన పదవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల టోర్నమెంట్ ఆదివారం ముగిశాయి. పోటీల్లో ఫైనల్‌లో మహబూబ్‌నగర్ జట్టు, నిజామాబాద్ జిల్లా జట్టుపై 1-0 తేడాతో గెలుపొంది ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో నిజామాబాద్ జట్టు నిలిచింది. సాయంత్రం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఫాల్గుణ, బృంగి ఆనంద్‌కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం, ఏకాగ్రత చేకూరుతుందన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారమందించాలని కోరారు. బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తృతీయ స్థానంలో ఖమ్మం, నల్గొండ జట్లు గెలిచాయి. కార్యక్రమంలో కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు ఘజానంద్‌కుమార్, నాగేష్, కల్వకుర్తి ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి విజయభాస్కర్, చందు, నరేష్, భీమేష్, శ్రీను, సీనియర్ క్రీడాకారులు, పలువురు నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, గిరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రముఖులు

లెఫ్ట్ ఓవర్ వెకెన్సీలో పదోన్నతులు ఇవ్వాలి

- స్పౌజ్‌లో తప్పిదాలు చేసిన టీచర్లపై చర్యలు తీసుకోవాలి
- ఉప విద్యాశాఖాధికారి, ఎంఈవో డైట్, బీఈడీ అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలి
- యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



సమావేశంలో మాట్లాడుతున్న చావ రవి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 14 : ఉపాధ్యాయుల బదిలీల అనంతరం మిగిలిపోయిన ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, బదిలీ అయిన ఎస్‌జీటీలను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాయలంలో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో సాంకేతికంగా జరిగిన పొరపాట్ల కొంత మందికి ఇబ్బందులు కలిగిందని, అలాంటి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. భార్యాభర్తలు ఉద్యోగులై దగ్గరగా ఉండాలన్న నిబంధనలను దుర్వినియోగం చేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ విద్యాశాఖ అధికారులను, ఎంఈవోలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. బీఈడీ, డైట్ కళాశాలల్లో ఉపాధ్యాయ విద్యను బలోపేతం చేసేందుకోసం ఖాళీగా ఉన్న అన్ని అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతి కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు చేపట్టాలన్నారు. కేజీబీవీ, యూఆర్‌ఎస్‌లలో అధ్యాపకులకు బదిలీలు నిర్వహించి, ఖాళీలను భర్తీ చేసేందుకు నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్‌లు మాట్లాడారు. స్పౌజ్ ఉపాధ్యాయులు కొందరు స్పౌజ్ పాయింట్లను పూర్తిగా తప్పుదోవ పట్టించారన్నారు. వారిపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కిష్టయ్య, ఉపాధ్యక్షులు ఉమాదేవి, నాయకులు అంజయ్య, డి.ఆజమ్, హేమంత్ కుమార్ వివిధ అంశాలపై చర్చించారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర జ్యోతిర్లింగార్చన

నాగర్‌కర్నూల్ టౌన్, జూలై 14: శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చేపట్టిన 83వ విశ్వశాంతి మహాయాగంలో భాగంగా ఎనమిదో రోజు ఆదివారం సామూహిక సూర్య నమస్కారాలు, బాల పూజలు, సహస్ర జ్యోతిర్లింగార్చన శక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున గోపూజ, తులసి పూజ, మహిళలు సామూహిక కుంకు మార్చన చేశారు. మధ్యాహ్నం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య 207 దంపతుల చేత శ్రీ సూర్య సరస్వతి హోమాలు చేశారు. మరోవైపు యాగ మండపంలో వేద పండితులు నిత్య అయుత చండీ అతిరుద్ర జప, పారాయణం, అభిషేక హోమాలు చేశారు. సాయంత్రం శ్రీకృష్ణజ్యోతి స్వరూపానంద స్వామిజీ పురుష భక్తుల చేత సామూహిక సూర్య నమస్కారాలు చేయించారు. తదనంతరం 8 ఏళ్ల వయస్సు లోపు బాలికల చేత బాల పూజలు చేయించారు. రాత్రికి యాగశాల ప్రాంగణంలో వేద మండితులు శాస్త్రోక్తంగా సహస్ర జ్యోతిర్లింగార్చన కనుల పండువగా చేశారు. యాగశాల ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగింది. కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీర్వాదాలు తీసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. నేడు ఉదయం అమృత పాశుపత మృత్యుంజయ, రుద్ర హోమాలు, సాయంత్రం విశేష పంచామృత దశ సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన చేయనున్నారు.



మహాయాగంలో సహస్ర జ్యోతిర్లింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు



భక్తులతో సామూహిక సూర్య నమస్కారాలు చేయిస్తున్న పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి

మతోన్మాదం నుంచి ప్రజలను రక్షించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

పాన్‌గల్, జూలై 14: బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్‌తో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇవ్వడమే తప్ప సామాన్య ప్రజలకు, రైతులకు, కూలీలకు వ్యతిరేకంగా పాలన చేస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. ఎండీ జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేయాలని, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీ సామాజిక వర్గాలపై దాడులను అరికట్టాలని, విద్యా, వైద్యానికి మౌళిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్ల సీపీఎం పార్టీ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌రెడ్డి, మండల నాయకులు ఎం.వెంకటయ్య, భీమయ్య, జి.వెంకటయ్య సూర్యవంశం రాము, నిరంజన్, ఆంజనేయులు, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను సన్మానించిన అమరచింత వాసి



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న నాగరాజు గౌడ్

అమరచింత, జూలై 14: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కల్లుగీత విభాగం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ సన్మానించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్‌లో జరిగిన తెలం గాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల భద్రత కోసం కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ కార్యక్రమంలో నాగరాజుగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి గౌడకులస్థుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సదస్సులో శాలువా, కల్లు లొట్టితో సాంప్రదాయబద్ధంగా సన్మానించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

కంభాళాపురంలో బోర్లు వేయించిన ఎమ్మెల్యే

శ్రీరంగాపురం, జూలై 14: మండలంలోని కంభాళాపూర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఆదివారం పీర్ల చావిడి దగ్గర ఒక బోరు, తాగునీటి ట్యాంక్ వద్ద మరో బోరును వేయించారు. ఈ రెండు బోర్లలో నీరు పుష్కలంగా లభించడంతో గ్రామస్థులు సంతోష వ్యక్తం చేశారు.

ఎంపీ మల్లురవిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్, జూలై 14: నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లురవి జన్మదినం సందర్భంగా ఆదివారం హైద రాబాద్‌లోని ఆయన నివాసంలో నియో జకవర్గ కాంగ్రెస్ నాయకులు కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ని యోజక వర్గ కాంగ్రెస్ నాయకు లు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, జడ్పీటీసీ మాజీ సభ్యు డు రామ్మూర్తినాయుడు కలిసి పూలమా లలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపీ మల్లురవికి శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ పగిడాల శ్రీనివాస్

కరాటే పోటీలో బంగారు పతకం

కొత్తకోట, జూలై 14 : పట్టణానికి చెందిన గాడ్స్‌ఆన్ వారియర్స్ తైక్వాం డో కరాటే అకాడమీ విద్యార్థి జాతీ య స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పతకం సాధించిన ట్లు ఆ అకాడమీ అధ్యక్షుడు మాస్టర్ అబ్దుల్‌నబీ ఆదివారం తెలిపారు. హైదారాబాద్‌లోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జాతీయ తైక్వాండో కరాటే పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఎస్‌కె. గౌస్ అండర్ 13 విభాగంలో ప్రత్యర్థి ని మట్టికరిపించి బంగారు పతకం గెలుపొందారు. బంగారు పతకం సాధించిన గౌస్‌ను అకాడమీ కరాటే మాస్టర్లు జాఫర్, సాదిక్, హరీశ్ యాదవ్, పృథ్వీరాజ్, శివరాజ్, ఇంతియాజ్, అంజి అరవింద్‌చారి, కురుమూర్తి యాదవ్ అభినందించారు.



పతకం సాధించిన విద్యార్థితో మాస్టర్లు

జోరందుకున్న వరి నాట్లు

- వర్షంలో కూడా నాట్లు వేస్తున్న మహిళలు



వర్షంలో కూడా నాట్లు వేస్తున్న మహిళలు

ఆత్మకూరు, జూలై 14: ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఆత్మకూరు మండలంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు అందుబాటులో ఉన్న కారణంగా వరి పంటను ప్రధాన పంటగా ఎంచుకుని రైతులు సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలో సమాంతర కాలువ, ఎడమ కాలువ అందుబాటులో ఉన్న కారణంగా మూలమల్ల, జూరాల, నందిమల్ల, గ్రామాల రైతులు కాలువలకు మోటార్లు వేసుకుని ముందుగానే నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో గత వారంలో ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయడంతో రైతులు కరిగె ట్లు పూర్తి చేసుకుని నాట్లకు సిద్ధమయ్యారు. కాగా ఆదివారం వర్షంలో కూడా మహిళలు నాట్లు వేస్తున్నారు. గత వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉండడంతో రబీ సీజన్‌లో సాగుకు నీటి విడుదల చేయకపోవడంతో రైతులు పంట విరామం ప్రకటించారు.

ఖరీఫ్ సీజన్‌లో దిగుబడి సాధిద్దాం

రబీ సీజన్‌లో పంట విరామం ప్రకటించిన రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లోనైనా ముందుగానే నాట్లు వేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆశిస్తున్నారు. దీనికి తోడు ఎగువ నుంచి ఆశించిన మేర వరద వస్తున్న కారణంగా ఈ సీజన్‌లో ముందుగానే సాగునీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగానే వరి నాట్లు ప్రారంభం కావడంతో మహిళలు వ్యవసాయ కూలీలకు చేతి నిండా పని దొరుకుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాలలో వరి నాట్లు ప్రారంభం కావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

వ్యాధుల కాలం

- చినుకు పడితే రోడ్లపై మురుగు నీరు
- దోమలు, ఈగలతో వ్యాధుల వ్యాప్తి
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- నిధులు లేక చేతులెత్తేస్తున్న అధికారులు



ఇళ్ల మధ్య నిలిచిన మురుగు నీరు, సంచరిస్తున్న పందులు

ఖిల్లాఘణపురం, జూలై 14: వర్షాకాలం వ్యాధుల కాలంగా మారుతోందని జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీలకు నిధుల సమస్యతో పారిశుధ్య నిర్వహణ లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం పేరుకుపోయి దోమలు, ఈగలకు ఆవాసా ప్రాంతాలుగా మారుతున్నాయి. వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జిల్లా యంత్రాంగం పారిశుధ్యం పడకేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అపరిశుభ్రత కారణంగా గ్రామాల్లోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఓ వైపు ఎండలు మరోవైపు అడపదడపా వర్షాలు కురుస్తుండడంతో సాధరణ జ్వరాలు, జలుబు దగ్గు లాంటి జబ్బులు జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్నాయి. గతేడాది జిల్లాలో మలేరియా, గెంగీ, డయేరియా లాంటి రోగాల కేసులు నమోదయ్యాయి. వీటిని పరిగణలోకి తీసుకుని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

గ్రామాల్లో పారిశుధ్య లోపం

జిల్లాలోని పలు గ్రామ పంచాయతీలలో పారిశుధ్య లోపంతో వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. జిల్లాలోని చాలా గ్రామాల్లో ప్రజల అవగాహన రాయిత్యంతో చెత్తా చెదారం నిల్వ ఉంచడంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. ప్రజలు తాగే మిషన్ భగీరథ నీరు సైతం కలుషితంగా మారుతోందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. నీటి నాణ్యతను పరీక్షించే కిట్లు సైతం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు కలుషిత నీటిని తాగుతున్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలో ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ వాటి నిర్వహణలో సైతం లోపాలు తలెత్తుతున్నాయి. జిల్లాలోని కొన్ని గ్రామాల్లో రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉండడంతో కంపు కొడుతోంది. మురుగునీరు వెళ్లే మార్గం లేకపోవడంతో ఇళ్ల మధ్యన మడుగులను తలపిస్తున్నాయి. డ్రైనేజీలు లేకపోవడంతో రహదారిపైనే నిలిచిన నీరులో దోమలు వాలిపోవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో నిధుల కొరతతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ప్రత్యేక అధికారులు వాపోతున్నారు. పరిసరాలు అధ్వానంగా మారితే గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉన్నది.

మిషన్ భగీరథ లీకేజీలపై దృష్టి పెట్టాలి

తాగునీరు ప్రధానంగా కలుషితమై పోవడంతో డయేరియా వ్యాధి విజృంభిస్తుంది. గ్రామాల్లోని చాలా ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు, గేట్ వాల్స్ వద్ద బురద నీరు నిల్వ ఉండడంతో లీకేజీల ద్వారా కలుషిత నీరు పైపులోనికి వెళ్లి నల్లాల ద్వారా సరఫరా అవుతుంది. నీటిని తాగిన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు కలిసి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని. జనావాసాల్లో దోమల వ్యాప్తిని నివారించడానికి ఫాగింగ్ చేయాలని అభిప్రాయపడుతున్నారు.

వనపర్తి జిల్లాలో..

జిల్లా ఏరియా ఆసుపత్రి 1, సామాజిక ఆరోగ్య కేంద్రాలు-4, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు- 16, ఆరోగ్య ఉప కేంద్రాలు-104, ఆయుర్వేదిక్, హోమియోపతి, యునాని ఆసుపత్రులు-12, పీహెచ్‌సీల్లో డాక్టర్లు 30 మందికి గాను 17 మంది, సీహెచ్‌సీల్లోని డాక్టర్లు జిల్లా ఆసుపత్రిలోనే విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఆసుపత్రుల్లో సుమారు 650 బెడ్లు ఉన్నాయి. కానీ వైద్యుల కొరత వేధిస్తున్నది.



ఖిల్లాఘణపురం కొత్త కాలనీలో డ్రైనేజీ లేకపోవడంతో మడుగును తలపించేలా నిలిచి ఉన్న మురుగు నీరు

నల్లాలో మురుగునీరు వస్తోంది



మిషన్ భగీరథ నల్లాలో మురుగు వస్తోంది. తప్పని పరిస్థితుల్లో కలుషిత నీరును వడబోసి తాగుతున్నాం. గ్రామంలోని కొత్త కాలనీలలో డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్లమీదనే మురుగు నీరు ప్రవహించి దుర్వాసన వస్తోంది. ప్రజల అవగాహన రాహిత్యంతో మురుగు కాలువలో చెత్తా చెదారం వేయడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కుమ్మరి కృష్ణ, ఖిల్లాఘణపురం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వానకాలం వ్యాధుల కాలం కావడంతో గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రతీ రోజు కాచి వడబోసిన నీటిని తాగాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతీ ఇంటిలో కుండలో, నీటి తొట్లల్లో నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంది. ప్రతీ శుక్రవారం డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పించాలి. వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వైద్యుల కొరత ఉన్న ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు.

- శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో, వనపర్తి

భారీ వాహనాలతో రోడ్డు అస్తవ్యస్తం

- నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లలో ఒండ్రు మట్టి తరలింపు
- రోడ్లపై పడుతున్న మట్టిపెల్లలు - కొద్దిపాటి చినుకులకే జారిపడుతున్న ద్విచక్ర వాహనదారులు

ఖిల్లాఘణపురం, జూలై 14 : మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు నుంచి కురుమూర్తి రాయ రిజర్వాయర్‌కు ఒండ్రు మట్టి తరలించేందుకు కొన్ని టిప్పర్లకు అనుమతులు తీసుకున్నారు. ఈ టిప్పర్ల సాకుతో మరికొన్ని టిప్పర్లతో నిబంధనలకు విరుద్ధంగా ఒండ్రు మట్టి తరలిస్తున్నారు. అనుమతులు లేని టిప్పర్లు ఒండ్రు మట్టిని తరలించి తిరుమలాయపల్లి గ్రామ శివారులో డంపు చేస్తున్నారు. అంతే కాకుండా టిప్పర్లలో నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్ వేసుకోవడంతో స్పీడ్ బ్రేకర్ల వద్ద బీటీ రోడ్డుపై ఒండ్రు మట్టి పడిపోతోంది. దీంతో కొద్దిపాటి చిరుజల్లులకు ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్న సంఘటనలు ఉన్నాయి. బీటీ రోడ్డు సైతం మట్టి రోడ్డుగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ఒండ్రు మట్టి తరలింపులో టిప్పర్ వాహనాల నుంచి మట్టి కింద పడకుండా జాగ్రత్తలు పాటించాలని గతంలో కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించినా క్షేత్ర స్థాయిలోని మండలం అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై నీటిపారుదల శాఖ ఈఈ మధుసూదన్ రావును వివరణ కోరగా మట్టి తరలింపునకు అనుమతి పొందిన టిప్పర్లను మాత్రమే వినియోగించాలని, వేరే ఇతర వాహనాలతో మట్టి తరలించొద్దని తెలిపారు. అంతే కాకుండా ఓవర్ లోడ్‌తో మట్టి తరలించవద్దని తెలిపారు.



ఒండ్రు మట్టి తరలింపుతో మట్టి రోడ్డుగా మారిన బీటీ రోడ్డు

ఖిల్లాఘణపురంలో నెంబరు ప్లేటు లేని టిప్పర్లలో ఒండ్రు మట్టిని తరలిస్తున్న దృశ్యం



స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు 30 శాతం సీట్లు

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి అర్బన్, జూలై 14: రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు 30 శాతం సీట్లు ఇస్తామని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థి నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 30 శాతం సీట్లు కేటాయించి వారిని గెలిపించుకుని భావితరం నాయకులుగా తీర్చి దిద్దుతామని తెలిపారు. కొంతమంది స్వార్థపరులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని వీడుతున్నారని వారికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తుంటే బూతులు తిడుతూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రైతుబంధు ఇవ్వలేక అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమయ్యావని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాల్లో తిరిగే ఎమ్మెల్యేలకు కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, విద్యార్థినులకు స్కూటీలు వంటివి ఏమయ్యాయి అని ప్రజలు నిలదీస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఒక సంవత్సరం గడువు ఇచ్చి హామీలు అమలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పార్టీ నుంచి ఎంతమంది వెళ్లిన కేసీఆర్ ఆధ్వర్యంలో అధైర్యపడడని, 14 ఏళ్ల స్వరాష్ట్రం కోసం ఉద్యమంలో ఎంతో మందిని చూసి వచ్చిన నాయకుడికి ఉద్యమించడం కొత్తేమీ కాదన్నారు. త్వరలోనే యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి యువతనే నాయకులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ యువత అధ్యక్షుడు సూర్యవంశం గిరి, నాయకులు చిట్యాల రాము, హేమంత్, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి

వనపర్తి రూరల్, జూలై 14: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించండి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జనసంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామప్రసాద్ ముఖర్జి జయంతి సందర్భంగా ఆదివారం వనపర్తి మండలంలోని చిట్యాల శివారులో చేయూత ఆశ్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి పండ్ల మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ.. శ్యామప్రసాద్ ముఖర్జి యొక్క ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా ప్రతీ ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఆశ్రమం చాలా చక్కగా క్రమశిక్షణతో ఇక్కడ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని అన్నారు. పెద్దల ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేసి సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌పేట మాజీ మండల అధ్యక్షుడు రాకాసి అరవింద్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల చేయూత అనాథ ఆశ్రమంలో మొక్కలు నాటుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం

వనపర్తి అర్బన్/అమరచింత, జూలై 14: జిల్లావ్యాప్తంగా వర్షం దంచి కొట్టింది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. అమరచింత మండలంలోని నందిమల్ల, సింగంపేట, మస్తీపూర్, పామిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రైతుల వ్యవసాయ పొలాల్లో వర్షంలో తడుచుకుంటూ తమ పనులను కొనసాగించారు. భారీ వర్షంతో పలు ప్రాంతాలలో డ్రైనేజీల నుంచి మురికి చెత్తా చెదారం రహదారిపైకి చేరింది. ధర్మపూర్, సింగంపేట ఇతర గ్రామాలకు బీటీ రోడ్డు లేక వర్షం నీటితో ఆ గ్రామాలకు వెళ్లే దారులు గుంతలమయం అయ్యాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రోజులుగా జిల్లాలో వర్షం కురవకపోవడంతో రైతులు ఆందోళనకు చెందారు. చాలా రోజుల తరువాత ఆదివారం ఎడతెరిపి లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మోస్తారు వర్షం నమోదు కావడంతో రైతుల మొహంలో ఆశలు చిగురించాయి.



వర్షంలో స్కూటీపై వెళ్తున్న యువకులు



జిల్లా కేంద్రంలో వర్షానికి తడుస్తూ వెళ్తున్న మహిళలు

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

పెబ్బేరు, జూలై 14: అనుమా నాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని వినాయక నగర్‌లో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామానికి చెందిన నరసింహ (55) అనుమానాస్పద స్థితిలో తన ఇంట్లోనే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారని, శుక్రవారం భార్య, కొడుకు, కోడలు ముగ్గురు కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. శనివారం మధ్యాహ్నం ఇంటి పక్కన వారు ఇంట్లోకి వెళ్లి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు శనివారం రాత్రి ఇంటికి చేరుకున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆదివారం మృతుని అన్న కుమారుడు కోమారి ప్రమోద్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు.

17న తొలి ఏకాదశి పూజలు

శ్రీరంగాపురం, జూలై 14: శ్రీరంగాపూర్‌లోని రంగనాయక స్వామి ఆలయంలో ఈ నెల 17న తొలి ఏకాదశి సందర్భంగా అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు విష్ణుస్వామి, కన్నయ్యస్వామి, సురేష్ ఆచార్యులు, ధనుంజయ చార్యులు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణానది నుంచి నదీ జలాలను తెచ్చి స్వామివారికి అష్టోత్తర శత కళాభిషేకం, విష్ణు సహస్రనామ తులసి అర్చన స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

'ఫీజుల దోపిడీ అరికట్టాలి'

వీపనగండ్ల, జూలై 14: ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రామకృష్ణ నవీన్‌లు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించు కోకపోవడం దారుణమన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులకు లేనిపోని పుస్తకాలు ఇచ్చి మోయలేనంత బరువు పెడుతున్నారని, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న మిత్రులు

పెద్దమందడి, జూలై 14: కలిసి చదువుకున్న స్నేహితులలో ఒకరు దూరం కావడంతో మిగతా స్నేహితులు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడ్డారు. పెద్దమందడి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి 2009బ్యాచ్ తోటి మిత్రులతో చదువు కున్న గ్రామానికి చెందిన రాఘవేందర్ ఆరు నెలల క్రితం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకొని తమ మిత్రులు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి తమ వంతుగా రూ.60 వేలు అందజేశారు. పిల్లల చదువు కోసం ఉపయోగించుకోవాలని మిత్ర బృందం సూచించారు. తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.